అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

- బిటి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.సుధాకర్‌రెడ్డి

మాట్లాడుతున్న ప్రిన్సిపల్ సుధాకర్‌రెడ్డి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

పట్టణంలోని బీసెంట్ దివ్యజ్ఞాన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు లెక్చరర్ ఇన్ లైబ్రరీ సైన్స్‌లో పనిచేయుటకు అనుభవం కలిగి ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈ నెల 22వ తేదీలోపు కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. జూన్ 24వ తేదీన ఉదయం 10 గంటలకు ఇంటర్వ్యూలకు హాజరు కావాలని తెలిపారు. హాజరయ్యే అభ్యర్థులు సంబంధిత పీజీ కోర్సులలో 55 శాతం మార్కులతోపాటు ఎంఫిల్, పిహెచ్‌డి లేదా యుజిసి నెట్, ఎపిసెట్‌లో అర్హత సాధించిన వారికి ప్రాధాన్యం ఉంటుందని పేర్కొన్నారు. సమావేశంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వెంకట శివారెడ్డి పాల్గొన్నారు.

'జగనన్న సురక్ష'పై ప్రత్యేక దృష్టి : జెసి

సమావేశంలో మాట్లాడుతున్న జెసి ఫర్మాన్ అహ్మద్‌ఖాన్

ప్రజాశక్తి-రాయచోటి

ప్రభుత్వం జగనన్న సురక్ష పేరుతో కొత్త కార్యక్రమాన్ని తలపెట్టిందని, ఈ కార్యక్రమంపై ప్రత్యేక ఫోకస్ పెట్టాలని అధికారులను జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్‌లో జగనన్న సురక్ష కార్యక్రమంపై సంబందిత అధికారులతో జెసి విసి ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 23వ తేదీ నుంచి జగనన్న సురక్ష కార్యక్రమం ప్రారంభమై జులై 23వ తేదీ వరకు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంపై సచివాలయం, వాలంటీర్లకు శిక్షణ ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంపై పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలన్నారు. అధికారులందరు ఛాలెంజ్‌గా తీసుకొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఏ సమస్యలు ఉన్నా వెంటనే వాటిని పరిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ఇందులో భాగంగా ప్రజలకు సంబంధించిన పత్రాలు, సర్టిఫికేట్ లు ప్రభుత్వ పథకాల సమస్యలు ఉంటె వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ పనుల నిర్వహణ కోసం మండల అధికారులు ఎక్కడికక్కడా క్యాంపులు నిర్వహించి తక్షణం పరిష్కరిం చాలన్నారు. మండల స్థాయిలో ఎంపిడిఓ, డిప్యూటి తాహశీల్దార్ ఒక బృందంగా, ఎంఆర్‌ఓ, ఇఒపిఆర్‌డి మరో బృందంగా, పురపాలక సంఘాల స్థాయిలో కమిషనర్ నేతృత్వంలో ఒక బృందంగా వారి పరిధిలోని గ్రామాలు, వార్డుల్లో పర్యటించాలన్నారు. ఏ సచివాలయం పరిధిలో ఏ తేదీలో పర్యటిస్తారో ముందే నిర్ణయించి ఆ తేది నాటికల్లా సచివాలయ పరిధిలో సిబ్బంది అవసరమైన మొత్తం ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. డాక్యుమెంటేషన్, సర్టిఫికేట్లు, ప్రభుత్వ పథకాలు, అర్హతలు తదితర వాటికి సంబంధించి మండల స్థాయిలో శిబిరాలు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో డిఆర్‌ఓ సత్యనారాయణ, ఆర్‌డిఓలు రంగస్వామి, మురళి, భాష్కర్, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహశీల్దార్లు, ఎంపిడిఓలు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న పంజం సుకుమార్‌రెడ్డి

ప్రజాశక్తి-రాయచోటి

రైతుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని స్పందన హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను ముఖ్యమంత్రి ప్రవేశ పెట్టారన్నారు. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు అడిగిన వెంటనే ఇస్తున్నామన్నారు. ట్రాన్స్‌ఫార్మ్‌లు మరమ్మతులు అయితే వెంటనే ఇస్తున్నామన్నారు. ప్రకృతి వైపరిత్యాల వల్ల జరిగే నష్ట పరిహారం కోసం అధికారులతో ఎప్పటికప్పుడు సర్వే చేయించి రైతులకు ప్రభుత్వం తరపునుంచి సకాలంలో నష్ట పరిహారం అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో రైతులు ఎక్కువగా ఉద్యాన పంటలు సాగు చేస్తారు. వ్యాల్యు యాడడ్ ప్రాజెక్ట్ ఏ విధంగా తీసుకొని రావాలి అనే దాని పైన అలోచించి వ్యాల్యు యాడెడ్ ప్రాజెక్ట్ తీసుకొచ్చి రైతులకు మేలు జరిగేలా చర్యలు తీసుకున్నామన్నారు. మామిడి, అరటి, బొప్పాయి, తదితర ఉద్యాన పంటలు గాలులు వీచినప్పుడు, పంట నష్టపరిహారం చెందినప్పుడు, వాటికి ధరలు లేక, పంట దిగుబడి ఎక్కువైనప్పుడు, ధరలు లేనప్పుడు, వ్యాల్యు యాడెడ్ ప్రాజెక్ట్ తీసుకొచ్చి జిల్లా రైతులకు మేలు జరిగేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఎస్‌హెచ్‌జి గ్రూపులు, రైతులు సంయుక్తంగా మామిడి కొనుగోలు చేసేలా చర్యలు తీసుకున్నామన్నారు. రైతులకు మేలు జరిగేలా ట్రాక్టర్లు, యంత్రపరికరాలు పంపిణీ చేశామన్నారు. ఎపిఎస్‌పిడిసిఎల్ ఎస్‌ఇ చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ పరిధిని మించి విద్యుత్ కనెక్షన్లు ఇచ్చామన్నారు. గతంలో ఒక ట్రాన్స్‌ఫార్మర్ తీసుకోవాలంటే ఎన్నో ఇబ్బందులు పడేవారు. నేడు దరఖాస్తు చేసుకున్న వెంటనే విద్యుత్ కనెక్షన్‌లు ఇస్తున్నామన్నారు. 9 గంటల పాటు నిరంతర విద్యుత్ అందించేందుకు జిల్లాలో 36 సబ్‌స్టేషన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపామన్నారు. రాయచోటిలో 11, రాజంపేటలో 8, కోడూరులో 7, మదనపల్లిలో 2, తంబళ్లపల్లిలో 6, పిలేరులో 2 సబ్ స్టేషన్‌లు ఏర్పాటు చేయబోతున్నామన్నారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ మండలి సభ్యులు బోదాషావలి పాల్గొన్నారు.

ప్రయివేటు బడి..అంతులేని దోపిడీ

నిబంధనలు పాటించని పాఠశాలలు
నిర్లక్ష్యంగా విద్యా శాఖ అధికారులు
ఆందోళనలో తల్లిదండ్రులు

ప్రజాశక్తి-రాయచోటి

కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి. ప్రయివేట్ పాఠశాలల్లో విద్యా సంస్థల యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలకు లోబడి జిఒలు ప్రకారం ఫీజులు వసూలు చేయమని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినప్పటికీ వాటిని బేఖాతర్ చేస్తున్నాయి. జిల్లాలో ప్రయివేటు స్కూళ్ల దోపిడీ నిరాటంకంగా సాగుతున్నది. ఫీజుల దోపిడికి తోటు పుస్తకాలు, యూనిఫారాలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులపై ఒత్తిడి తెస్తుండడం వారి కాసుల దాహార్తికి నిదర్శనం. కార్పొరేట్ పాఠశాలల ఆగడాలకు అడ్డుకట్ట వేయాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నారు.

జిల్లా వ్యాప్తంగా 547 ప్రయివేటు పాఠశాలలో 93,903 మంది విద్యార్థులు ఉన్నారు. పాఠశాలలో నోటీసు బోర్డు వివరాలు ఏర్పాటు చేయాలని ఉన్నతాధికారుల సూచించినప్పటికీ జిల్లా వ్యాప్తంగా ఏ పాఠశాలలో కూడా అమలు చేయకపోవడం శోచనీయం. యూనిఫామ్, పుస్తకాల పేరుతో అధిక ఫీజులు వసూలు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్, బూట్లు, బెల్టు, ఐడి కార్డు, ఇతర వస్తువులకు అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నారు. దీనిపై విద్యా శాఖ అధికారులు మౌనం వహిస్తున్నారు. ఇప్పటికే పాఠశాలలు ప్రారంభమై ఆరు రోజులు గడిచినప్పటికీ పుస్తకాలు, యూనిఫాం పేరిట రూ.10 వేలకు పైగా వసూలు చేస్తున్నారు. ఒకటి నుండి 10వ తరగతి వరకు వేల రూపాయలు యాజమాన్యాలు వసూలు చేస్తున్నా విద్యా శాఖ అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఎల్‌కెజి, యుకెజి పేరిట భారీ మొత్తంలో ప్రయివేట్ పాఠశాలలు వసూలు చేస్తున్నాయి. కేవలం పుస్తకాలు, యూని ఫాంకే రూ.10 వేలు వసూలు చేస్తే, ఫీజులు మాత్రం ఏ స్థాయిలో వసూలు చేస్తారో అర్థం చేసుకోవచ్చు. రాయచోటిని జిల్లా చేసి ఏడాది పూర్తి కావడంతో ఇది అదునుగా భావించిన యాజమాన్యాలు అధికంగా ఫీజులు వసూలు చేస్తున్నారు.

కార్పొరేట్ యాజమాన్యాల తీరుతో తల్లిదండ్రులు దిక్కుతోచని స్థితిలో పడిపోయారు. ఎక్కువ మంది తల్లితండ్రులు ప్రయివేట్ పాఠశాలల వైపే మొగ్గు చూపుతున్నారు. విద్యా బోధనలు, క్రమశిక్షణ, మెరుగైన సేవలందించడంలో ఏ ప్రయివేట్ పాఠశాలలో సరైన పద్ధతి అవలంభిస్తారని భావించి ఎక్కువగా తల్లిదండ్రులు ప్రయివేట్ పాఠశాలల వైపే వెళ్ళడం గమనార్హం. ప్రభుత్వ పాఠశాలలో మాత్రం కొన్ని ప్రాంతాల్లో సరైన వసతులు లేక పోవడం వలన తల్లిదండ్రులు ప్రయివేట్ పాఠశాలల వైపే వెళుతున్నట్లు తెలుస్తుంది. ఏది ఏమైనా విద్యా శాఖ అధికారుల నిర్లక్ష్యమే ప్రయివేట్ పాఠశాలలు నిబంధనలు పాటించడం లేదు. ప్రయివేట్ పాఠశాలల్లో అధిక ఫీజుల వసూళ్లకు ప్రధాన కారణమని చెప్పవచ్చు. ఇదిలా ఉంటే జిల్లాలో కొన్ని పాఠశాలలకు అనుమతులు కూడా లేవు. వాటిపైన విద్యా శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తుంది. కొంత మంది ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు అనుమతి తెచ్చుకొని 7వ తరగతి వరకు కూడా విద్యా బోధనలు అందించే పరిస్థితి కనపడుతుంది. మరి కొన్ని పాఠశాలలు సరైన ఆట స్థలం, పాఠశాల అనుమతులు లేనట్లు తెలుస్తుంది. దీనిపైన విద్యా శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి పెడితే తప్ప జిల్లాలో ఉండే ప్రయివేట్ పాఠశాలలు, ఇష్టానుసారంగా వ్యవహరించే పరిస్థితి కనపడుతుంది. ఇప్పటికే పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చిన పాఠశాలలపై చర్యలు తీసుకో వాలని పలువురు కోరుతున్నారు.

ఫీజులను నియంత్రించాలి..

ప్రయివేటు పాఠశాలలో పిల్లలను చదివించాలంటే భయమేస్తుంది. జూన్ నెలలో పాఠశాలలో ప్రారంభమవుతాయి, పిల్లలకు పాఠశాలలో ఫీజులు, పుస్తకాలు, యూనిఫామ్, బస్సు ఫీజు ఇతర వస్తువులపైన అధిక రేట్లు వసూలు చేస్తున్నారు. ప్రభుత్వం ప్రయివేట్ పాఠశాల ఫీజులను నియంత్రించేందుకు చర్య తీసుకోవాలి.

- రాజశేఖర్, విద్యార్థి తండ్రి, రాయచోటి.

చర్యలు తీసుకోవాలి

కార్పొరేట్, ప్రయివేటు విద్యా సంస్థల ఫీజు నియంత్రణ కమిటీ వేసి ఆర్భాటం చేయటం తప్ప ఆచరణలో శూన్యమం. వెంటనే ఫీజులు నియంత్రణ చేయాలి. విద్యార్థుల తల్లిదండ్రులను ఫీజుల కోసం వేధిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి. ప్రతి సంవత్సరం పాఠ్యపుస్తకాలు వేల రూపాయలు పెట్టి తల్లిదండ్రులు కొంటున్నారు. ఐకాన్, ఒలంపియాడ్, టెక్నో, ఐఐటి, జెఇఇ వంటి పేర్లు పెట్టి ప్రభుత్వం ఇచ్చిన సిలబస్ కంటే కొత్త సిలబస్‌ను క్రియేట్ చేసుకుని వీటి పేరుతో వ్యాపారం చేస్తున్నారు. ప్రభుత్వ అధికారులకు తెలిసిన కూడా పట్టించుకోవడంలేదు.ప్రభుత్వం స్పందించి కార్పొరేట్, ప్రయివేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి.

- సర్వేపల్లి నరసింహ, జిల్లా కార్యదర్శి, ఎస్ఎఫ్ఐ, అన్నమయ్య.

కఠిన చర్యలు తీసుకుంటాం

తమకు ఇంత వరకు ఎవరు ఫిర్యాదు చేయలేదు. తల్లిదండ్రులు ఎవరైనా ప్రయివేట్ పాఠశాలలో అధిక ఫీజులు, పుస్తకాల పైన అధిక రేట్లు తీసుకుంటున్నారని ఫిర్యాదు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం.

- శ్రీరామ్ పురుషోత్తం, డిఇఒ, అన్నమయ్య.

సమావేశంలో మాట్లాడుతున్న జెసి ఫర్మాన్ అహ్మద్‌ఖాన్

రైతులు లాభాల బాటలో నడిచేలా ప్రణాళికలు

ప్రజాశక్తి-రాయచోటి

రైతులు లాభాల బాటలో నడిచేలా ప్రణాళికలు రూపొందించాలని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని స్పందన హాలులో రాష్ట్ర ఉద్యాన సలహాదారు, జిల్లా వ్యవసాయ సలహా బోర్డు చైర్మన్ అధ్యక్షతన జిల్లా వ్యవసాయ సలహా మండలి సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ విత్తనాలు, పురుగుమందులు సకాలంలో రైతులకు అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సలహా మండలి సమావేశంలో లేవనెత్తిన సమస్యలన్నీ కూడా అధికారులు నోట్ చేసుకొని ఎప్పటికప్పుడు సంప్రదిస్తూ రైతుల సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు విస్తృత సేవలు అందివ్వాలన్నారు. ఖరీఫ్ సీజన్లో సాగుకు అవసరమైన అన్నిరకాల నాణ్యమైన ఎరువులు, విత్తనాలను రైతుభరోసా కేంద్రాల్లో రైతులకు అందుబాటులో ఉంచాలన్నారు. పశువులకు సోకుతున్న లంపి స్కిన్ పట్ల పాడి పాడిపశువుల యాజమానులు అప్రమంతంగా ఉండేలా చర్యలు తీసుకోవడంతోపాటు గ్రామీణ ప్రాంతాలలో పశు వైద్యులు సకాలంలో వ్యాక్సినేషన్ అందించాలన్నారు. పసుపు పంట పండించిన రైతుల ఉత్పత్తిని మద్దతు ధరకు త్వరితగతిన కొనుగోలు చేయాలని మార్కెటింగ్ శాఖ ఎడిని ఆదేశించారు. ఆర్‌బికెలలో ఎరువుల కొరత లేకుండా సకాలంలో సరఫరా చేయాలన్నారు. మత్స్యకారులకు ప్రభుత్వ అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాల పట్ల అవగాహన కల్పించి, ఆ పథకాలు లబ్ధి పొందేలా చర్యలు తీసుకోవాలని మత్స్యశాఖ జెడిని సూచించారు. రైతులు సాగు చేసిన పంటల వివరాలను ఈ కాప్ బుకింగ్ చేయించుకోవాలన్నారు. డాక్టర్ వైయస్సార్ ఉచిత పంటల బీమా పథకం కింద ప్రీమియం మొత్తం ప్రభుత్వమే చెల్లిస్తుంది అన్నారు. రైతుకు వెన్నుదన్నుగా ఉండాలని వ్యవసాయ, అనుబంధ రంగాల అధికారులకు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి తెలిపారు. పీలేరులో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ అగ్రికల్చర్ ల్యాబ్‌ను త్వరతిగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు. వ్యవసాయ భూములకు సబ్సిడీ కింద సోలార్ ఫెన్సింగ్ అందించాలని వారు కోరారు. గ్రామాల వారీగా ఆర్‌బికెల పరిధిలో వ్యసాయ సహాయకులు సీజన్ వారీగా ఆయా ప్రాంతాల్లో పండించే పంటలు, వాటికి ఆశించే చీడపీడలు, పైర్లకు అందాల్సిన పోషక విలువలు, ఎరువుల వాడకంపై ముందస్తుగా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి చంద్ర నాయక్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి రవీంద్రబాబు, సిరికల్చర్ జిల్లా అధికారి రాజశేఖర్, ఎపిఎంఐపి పీడీ వెంకటేశ్వర రెడ్డి, జిల్లా పశు సంవర్ధక శాఖ జెడి గుణశేఖర్ పెళ్లై డాక్టర్, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు దీన్నెపాడు రవిరాజు, బోదశ వలి పాల్గొన్నారు.

వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-పీలేరు

సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చలి, జ్వరమా మలేరియా కావచ్చని, వ్యాధి నియంత్రణకు ముందుస్తు నివారణ చర్యలు చక్కటి ఫలితాల్నిస్తాయని హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య తెలిపారు. శుక్రవారం మలేరియా నివారణ అందరి బాధ్యత అనే అంశంపై గూడరేవుపల్లె గ్రామ ప్రజలకి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మలేరియా వ్యాధి జూన్ నుండి అక్టోబర్ నెల మధ్యకాలంలోనే వ్యాప్తి జరుగుతుందని చెప్పారు. మలేరియా వ్యాధి కారక క్రిమిని రోగి నుండి ఆరోగ్యవంతుడికి చేర్చేది ఆడ అనాఫిలస్ దోమేనన్నారు. రోజు మార్చి రోజు జ్వరం, తలనొప్పి, వణుకుతోకూడిన చలి, జ్వరం, చెమటలు మొదలగు లక్షణాలతో బాధపడుతుంటే దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత రక్తపరీక్షల ద్వారా వ్యాధినిర్ధారణ చేసుకుని నివారణ పొందాలని సూచించారు. కార్యక్రమంలో ఎఎన్ఎం ఫామున్నిస, సిహెచ్‌ఒలావణ్య, గ్రామ వాలంటీర్లు, ఆశ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

నాడు-నేడు పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

- జెసి ఫర్మాన్ అహ్మద్‌ఖాన్

మాట్లాడుతున్న జెసి ఫర్మాన్ అహ్మద్‌ఖాన్

ప్రజాశక్తి-రాయచోటి

మనబడి, నాడు-నేడు రెండో విడత సంబంధించి అన్ని తరగతి గదులు, ఎలక్ట్రికల్, మరుగుదొడ్ల రిపేర్లు, నూతన వంటగది, మరుగుదొడ్ల నిర్మాణాలు జూన్ 30వ తేదీ నాటికి పూర్తి చేయాలని సంబంధిత అధికారులను జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో మనబడి నాడు-నేడు పనుల పురోగతిపై మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఒలు, మండల విద్యాశాఖ అధికారులు, ఫీల్డ్ ఇంజినీర్‌లతో జాయింట్ కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనబడి నాడు నేడు పనులు ఆశించినటువంటి స్థాయిలో జరగటం లేదని, పనుల వేగవంతం చేయాలని సూచించారు. నత్తనడకన జరుగుతున్న సంబంధిత మండలాల అధికారులకు జాయింట్ కలెక్టర్ హెచ్చరించారు. అందులో భాగంగా రేపటి వారానికి ఎన్ని పనులు పూర్తి చేయగలరో అందరి నుండి యాక్షన్ ప్లాన్ తీసుకున్నారు. అంగన్వాడీ కేంద్రాలలో అదనపు తరగతి గదుల నిర్మాణంలో చోటు చేసుకున్న జాప్యానికి సిడిపిఒల నుండి వివరణ కోరారు. ప్రధానోపాధ్యాయులు మారిన నాడు నేడు పాఠశాలల్లో మూడు రోజుల్లో బ్యాంకు అకౌంట్లు వారి పేరు మీద మార్చుకొని, పనులకు అంతరాయం లేకుండా కొనసాగించాలని పేర్కొన్నారు. నిర్దిష్ట సమయానికి పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో డిఇఒ కార్యాలయ ఎడి ప్రసాద్‌బాబు, సిఎంఒ కరుణాకర్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్‌ఇ ప్రసన్న కుమార్, మురళీధర్, డిఇ సుధాకర్ పాల్గొన్నారు.

ప్రతిభావంతులను ప్రోత్సహించడమే లక్ష్యం : 'చింతల'

ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థికి చెక్ అందజేస్తున్న ఎమ్మెల్యే చింతల

ప్రజాశక్తి-పీలేరు

విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారిలో ఉత్సాహాన్ని నింపి, ఉత్తమ ఫలితాలను సాధించడానికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆణిముత్యాలు కార్యక్రమాన్ని చేపట్టారని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఆవరణంలో జరిగిన కార్యక్రమంలో 2022-23 విద్యా సంవత్సరం పబ్లిక్ పరీక్షా ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను విద్యాశాఖ తరపున ప్రశంసా పత్రం, జ్ఞాపిక, నగదు బహుమతి, శాలువాతో సత్కరించారు. పీలేరు నియోజకవర్గస్థాయిలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన ఆంధ్రప్రదేశ్ గురుకుల కళాశాల విద్యార్థులు గుణశేఖర్, ముఖేష్ కుమార్, కలకడ మోడల్ కళాశాల విద్యార్థిని ఆఫ్రిన్ సుల్తానా, కె.వి పల్లి మోడల్ కళాశాల విద్యార్థిని వర్షిత, పీలేరు అంబేద్కర్ సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల కళాశాల విద్యార్థిని పల్లవి లకు వారు సాధించిన ఉత్తమ ఫలితాలను బట్టి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థాయిలో వారికి నగదు పురస్కారాలతో పాటు జ్ఞాపిక, ప్రశంసా పత్రాలు, శాలువాలతో సత్కరించారు. అదేవిధంగా పీలేరు నియోజకవర్గం పరిధిలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 10వ తరగతి అభ్యసించి నియోజకవర్గస్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థాయి మార్కులు సాధించిన పీలేరు కోటపల్లి జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థిని కె.వర్షిత, కె.వి పల్లి మోడల్ స్కూల్ విద్యార్థిని డి. సౌమ్యశ్రీ, పీలేరు జిల్లా పరిషత్ ప్రధాన ఉన్నత పాఠశాల విద్యార్థి పి. ఉదయ్ వెంకటేష్ లకు నగదు బహుమతులతో పాటు ప్రశంసా పత్రం, జ్ఞాపిక అందజేసి వారి తల్లిదండ్రులను కూడా శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో పీలేరు సర్పంచ్ డాక్టర్ షేక్ హబీబ్ బాష, వైస్ ఎంపిపి వెంకటాచలపతి, కె.వి పల్లి ఎంపిపి ఈశ్వరమ్మ, పీలేరు ఏఎంసీ చైర్మన్ ఎల్లయ్య, ఎపి వేర్‌హౌస్ శాఖ డైరెక్టర్ నాగరాజమ్మ, వైసిపి జిల్లా మహిళా అధ్యక్షులు మహిత ఆనంద్, పీలేరు తహశీల్దార్ కె.ధనుంజయులు, ఎంపిడిఒ మురళీమోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

మదనపల్లె అర్బన్: ప్రతి విద్యార్థీ ఆణిముత్యమేనని ఎమ్మెల్యే నవాజ్ బాష అన్నారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి, ఇంటర్మీడియట్‌లోని టాపర్లకు జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గ పరిధిలో ప్రతిభ కనబరచిన టాపర్లకు నగదు బహుమతితో పాటు జ్ఞాపికలు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్క పేద విద్యార్థి చదువుకొని ఉన్నత శిఖరాలకు అధిరోహించాలన్నదే జగనన్న ముఖ్య ఉద్దేశమని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మనూజారెడ్డి, ఎపిఎండిసి చైర్మన్ షమీం అస్లాం, మున్సిపల్ వైస్ చైర్మన్లు జింకా వెంకటాచలపతి, నూర్ ఆజం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తట్టి శ్రీనివాసులురెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

పరాకాష్టకు చేరిన వైసిపి నేతల అవినీతి : ఆర్‌ఆర్

ప్రజాశక్తి-రాయచోటి

ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి రాష్ట్ర వ్యాప్తంగా వైసిపి మంత్రులతో పాటు ఎమ్మెల్యేలు నాయకులు మట్టి, ఇసుక, మద్యం, డ్రగ్స్ మాఫియాలకు పాల్పడుతూ కోట్ల రూపాయలు అక్రమ మార్గాల ద్వారా కొల్లగొడుతున్నారని మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్‌రెడ్డి ఆరోపించారు. శుక్రవారం అయన టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడ చూసినా వైసిపి నేతల అవినీతి, అక్రమాలు, దౌర్జన్యాలకు అడ్డు, అదుపు లేకుండా పోయిందన్నారు. జిల్లా పరిధిలో తాగునీటి మాఫియాకు తెరలేపారన్నారు. ఉమ్మడి కడప జిల్లాలో తాగునీటిన సరఫరా చేసినట్లు వైసిపి నేతలు దొంగ బిల్లులు సృష్టించి రూ.కోట్లు దోచుకున్నారని తెలిపారు. అడ్డదారుల్లో చేయని పనులకు బిల్లులు చేసి అప్పనంగా వైసిపి నాయకులకు కార్యకర్తలకు డబ్బులు ఇస్తే రాబోయే ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు అవకాశం ఉంటుందని ముఖ్యమంత్రి జగన్ ఆలోచిస్తున్నారని విమర్శించారు. నిజంగానే తాగునీటి సరఫరా చేయలేదని దొంగ బిల్లులు సృష్టించుకున్నారన్న కారణంగానే గతంలో ఉమ్మడి జిల్లాలో ఉన్న కలెక్టర్లు ఈ బిల్లులకు అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇవ్వకుండా మొఖం చాటేసుకున్నారని చెప్పారు. నీటి సరఫరా చేయకుండానే సరఫరా చేసినట్లు అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ పొందిన ఈ నీటి మాఫియాపై టిడిపి పార్టీ తరపున విజిలెన్స్ విజిలెన్స్ అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు హైకోర్టులో కేసు వేస్తామన్నారు. సమావేశంలో టిడిపి పట్టణ అధ్యక్షులు ఖాదర్ వలీ, పెమ్మాడపల్లి సర్పంచ్ పల్లపు వాసు, మాజీ సర్పంచ్ బసయ్య, నాగభూషన్‌రెడ్డి పాల్గొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ కరీముల్లా

ముస్లిం మైనార్టీల పక్షపాతి సిఎం జగన్

- జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్.ఎ.కరీముల్లా

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మైనార్టీల అభ్యున్నతికి సంక్షేమ పథకాల ద్వారా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ ఒడ్డి పెద్దపీట వేస్తున్నారని జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్.ఎ.కరీముల్లా పేర్కొన్నారు. శుక్రవారం మదనపల్లె రూరల్ మండలం తట్టివారిపల్లెలోని మస్జిద్-ఎ-ఖదీజతుల్ కుబ్రాను సందర్శించి నమాజులో పాల్గొన్నారు. అనంతరం మస్జిద్ బయట హర్ దిల్ మే వైయస్ఆర్ హమ్ సబ్ జగన్ కే సాథ్ పేరుతో ముద్రించిన కరపత్రాలు విడుదల చేశారు. మస్జిద్ పెద్దలతో, కమిటీ సభ్యులతో సమావేశమై స్థానికంగా నెలకొన్న సమస్యలు తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా కరీముల్లా మాట్లాడుతూ ముస్లిం సోదరుల కష్టాలు తెలుసుకున్న వైయస్ఆర్, ముఖ్యమంత్రి అయ్యాక ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారని, ఏకంగా ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన ఘనత ఆయనదేనన్నారు.తండ్రి ఆశయాలను పుణికిపుచ్చుకున్న ముఖ్యమంత్రి జగన్ మైనారిటీల అభ్యున్నతే పరమావధిగా అనేక పథకాల్లో వారికి పెద్దపీట వేస్తున్నారని గుర్తు చేశారు. మైనార్టీల ఆకాంక్షలకు అనుగుణంగా మైనారిటీ సబ్ ప్లాన్ తీసుకొచ్చి చరిత్ర సృష్టించారని తెలిపారు. ముస్లింల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి ఉన్న అడ్డంకులను ప్రభుత్వం తొలగించి గడిచిన నాలుగేళ్లలో వివిధ పథకాల కింద లబ్దిదారులకు నేరుగా వారి బ్యాంక్ ఖాతాల్లో నగదు జమ చేసిందన్నారు. అనంతరం మసీదు కమిటీ కరీముల్లాను శాలువతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో హాజీ సాబ్ ఇమామ్, మౌజం పీరాంసాబ్, విశ్రాంత ఎస్ఐ మున్నా, ముత్తవలిఖాసీం, అల్తాఫ్, వాజీద్, మస్జీద్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో రాక్షస పాలన : జనసేన

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

రాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తోందని జనసేన రాయలసీమ కో-కన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి అన్నారు. మండలంలోని వేంపల్లి దళితవాడకు చెందిన అదేమ్మ, కదిరిప్ప కూతురు స్వాతిపై వైసిపి నాయకులు దాడి చేసి, దుర్భాషలాడడంతో ఆ అవమానాన్ని భరించలేక అమ్మాయి ఆత్మహత్యాయత్నం చేసుకోవడంతో కుటుంబీకులు జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న యువతిని శుక్రవారం పరా మర్శించి వారి కుటుంబానికి అండగా జనసేన ఉంటుందని హామీ ఇచ్చారు. స్వాతి వైద్య ఖర్చులకి ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి దగ్గర నుంచి మంత్రి, ఎమ్మెల్యే, కార్యకర్త వరకు దౌర్జన్యాలు, దాడులు చేస్తున్నారన్నారు. పోలీసులు వెంటనే స్పందించి దోషులను కఠినంగా శిక్షించాలని అవసరమైతే జనసేన పార్టీ తరుపున హైకోర్టు వరకు వెళ్తామన్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు జంగాల శివరాం రాయల్, గడ్డం లక్ష్మీపతి, రెడ్డెమ్మ, శేఖర, రామకృష్ణ, రవి, శివ, నరసింహులు, వెంకటరమణ, రఘు, నల్లప్ప పాల్గొన్నారు.



ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న యువతిని పరామరిస్తున్న రాందాస్ చౌదరి

రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించే ఫ్లెక్సీలతో పోలీసులు, లయన్స్‌క్లబ్ సభ్యులు

లయన్స్‌క్లబ్ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-రామాపురం

ప్రజా సేవలో లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి సేవలు అభినందనీయమని సిఐ వరప్రసాద్ అన్నారు. శుక్రవారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఆది డెంటల్ కేర్ డా.బి.ఆదినారాయణరెడ్డి ఆర్థిక సౌజన్యంతో రామాపురం పోలీస్ స్టేషన్‌కు ట్రాఫిక్ నియమనిబంధనల ఫ్లెక్సీలను ఎస్ఐ కొండారెడ్డికి అందించారు. రాయచోటి అధ్యక్షులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించాలని కోరారు. అనంతరం సర్కిల్ సిఐ, ఎస్ఐలు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ వారు ప్రజలకు ఉపయోగపడే ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారని ప్రజలకు ఎక్కడ ఏ అవసరం వచ్చినా మేమున్నామంటూ ముందుకు వచ్చి సహాయం చేస్తున్నారని కొనియాడారు. మండలంలో కూడా ప్రమాదాలు జరగకుండా చేయడానికి మా పోలీసు స్టేషన్‌కు లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ వారు తమ వంతుగా ట్రాఫిక్ నియమ నిబంధనలు ప్రజలకు తెలిపేందుకు సూచిక ఫ్లెక్సీలను అందించి వారికి ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో లయన్ బి.ఆనంద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కలికిరిలో ఉత్సవ విగ్రహ మహోత్సవం

ప్రజాశక్తి-కలికిరి

అంకాలమ్మ ఉత్సవ విగ్రహ మహోత్సవం కలికిరి అంకాలమ్మ గుడి వద్ద ఆలయ నిర్వాహకులు వైభవంగా నిర్వహించారు. కలికిరి క్రాస్ రోడ్డులోని కలకడ రోడ్డులో వెలసిన శ్రీ అంకాలమ్మ అమ్మవారి ఆలయంలో రెండు రోజుల పాటు ఉత్సవ విగ్రహ మహోత్సవం ఎంతో వైభవంగా నిర్వహించారు. మొదటి రోజు గణపతి పూజతో మొదలై రాత్రంతా అమ్మవారి కీర్తనలు, భజనలతో భక్తులు అమ్మవారి సేవలో తరించారు. రెండవ రోజు శుక్రవారం ఉదయం 6 గంటలకు కలన్యాసం, మహా పూర్ణాహుతి, విగ్రహ అలంకారం, మహా నీరాజనం నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం అన్నదాన కార్యక్రమం చేశారు. సాయంత్రం నుంచి పురవీధుల్లో ఉత్సవ విగ్రహాన్ని ఊరేగింపు చేయడంతో పట్టణంలోని ప్రజలు అమ్మవారికి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు.

విద్యార్థులకు విద్యా కానుకను అందజేస్తున్న సర్పంచ్

విద్యా కానుకను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-నందలూరు

జగనన్న విద్యాకానుకను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నతమైన చదువులు చదవాలని నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ బుజ్జి సూర్యనారాయణ పేర్కొన్నారు. అరవపల్లి లోని మండల ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు జగనన్న విద్య కానుక పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి బాగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు. పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ బొమ్మి సాయికృష్ణ, సచివాలయ కన్వీనర్ నాగభూషణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వరలక్ష్మి, ఉపాధ్యాయులు వెంకటరమణ, విజయలక్ష్మి, కమిటీ మెంబర్ శివశేఖర్, పాల్గొన్నారు. **లక్కిరెడ్డిపల్లె :** స్థానిక జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో విద్యార్థులకు జగనన్న విద్యా కానుకను కమిటీ చైర్మన్ వై. లక్ష్మి రాజ్యం పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా విద్యార్థులకు మంచి సౌకర్యాలతో చదువుకోవాలనే ఉద్దేశంతో ఆహారం, దుస్తులు, బూట్లు, అందిస్తుందన్నారు. పాఠశాల నుంచి బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులు, రెడ్డమ్మ, శ్రీలక్ష్మి, సుజాత, ప్రసన్నలక్ష్మి, శ్రీవల్లి లను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మల్లయ్య కొండపై సందర్శకుల సందడి

ప్రజాశక్తి-తంబళ్లపల్లె

మండల కేంద్రానికి సమీపంలోని మల్లయ్య కొండపై సందర్శకుల తాకిడితో సందడి నెలకొంది. శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుదూర, స్థానిక ఆర్థిక సహకారంతో గుట్టలో వెలసిన గౌరమ్మ తల్లికి ప్రత్యేక అలంకరణ చేశారు. పూజారి శేఖర్ అమ్మవారికి ప్రత్యేక అలంకరణతో పూజలు అభిషేకాలు నిర్వహించారు. దర్శనం చేసుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.

దిశ యాప్‌పై అవగాహన

ప్రజాశక్తి-కలకడ

ఆపదలో ఉన్న ప్రతి మహిళ దిశ యాప్‌ను ఉపయోగించాలని ఎస్ఐ తిప్పేస్వామి తెలిపారు. మండలంలోని పాఠశాలలు, ప్రభుత్వ ప్రయివేట్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు దిశ యాప్ గురించి అవగాహన కల్పించారు. ప్రతి మహిళ తమకున్న సెల్‌ఫోన్ నందు దిశ యాప్ డౌన్లోడ్ చేసుకుని తద్వారా ప్రమాద సమయాల్లో ఎలాగా ఉపయోగించుకోవాలని అంశంపై వివరించారు. ఈ యాప్ ద్వారా ప్రమాదంలో ఉన్న మహిళలు యాప్ ద్వారా సమాచారం అందించిన వెంటనే పోలీసులు మీ దరికి చేరి ప్రమాదం నుంచి విముక్తి పరచేందుకు పోలీసులు చేరువలో ఉంటారని తెలిపారు. ప్రతి మహిళ ఆడపిల్లలు తప్పనిసరిగా దిశ యాప్‌ను సెల్ ఫోన్‌లో డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎఎస్ఐ బాలకృష్ణ, పోలీస్ సిబ్బంది, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **చిన్నమండెం :** మండల కేంద్రంలో ప్రధాన కూడళ్లలో మహిళలకు, వాహనదారుల పోలీసులు దిశ యాప్ పై అవగాహన కల్పించారు. వారి సెల్ ఫోన్లలో దిశ యాప్‌ను డౌన్‌లోడ్ చేయించారు.

దిశ యాప్‌పై అవగాహన కల్పిస్తున్న పోలీసులు

IN THE COURT OF THE HON'BLE 3rd ADDITIONAL JUNIOR CIVIL JUDGE, KADAPA
O.S.No. 43 2017
Duggi Venkateswarlu son of late Subbaiah, aged about 64 years, Hindu, residing at 16-1131, Municipal Colony, Masapet, Kadapa City. ...Plaintiff
Vs
Gundlapalli Philips having died his Lrs.
1. Gundlapalli Samuel, Son of G. Venkataiah aged about 42 years, Hidu, P.H. woker in Kadapa Municipal Corporation, R/o. 6/986, Municipal Quarters, Sankarapuram, Kadapa City & District.
2. Gundlapalli Prasad Son of G. Venkataiah aged about 63 years, Hidu, R/o. Masapet, Kadapa City & District.
3. Smt. Bhagyamma wife of Seshaiah, aged about 56 years, Hindu, Housewife, R/o. Masapet, Kadapa City & District.
4. Smt. Nuthalapati Sugunamma W/o. late N. Penchalaiah Residing at D.No.2/68, Aravapalli, opp. Kalappa Gudi, Nandalur, Annamaiah District. ...Defendants
SUMMONS TO DEFENDANT NO. 4
(Smt. NUTHALAPATI SUGUNAMMA)
The above suit is filed by the plaintiff against defendants Nos.1 to 4 including you, being the Legal heirs of Gundlapalli Phillips for recovery of the suit promote debt borrowed by G. Philips from his estate. You have been evading court process. So, you are hereby informed by this paper publication notice that the above suit is posted for your appearance before the above Court on 19-06-2023 at 10-30 a.m. failing which, the matter will be decided against you exparte.
//By order of the Court//
M. SHANAWAZ KHAN
Advocate for Plaintiff,
KADAPA. Cell: 9849194916.

మామిడిలో సస్యరక్షణ చర్యలపై శిక్షణ

రైతులకు సస్యరక్షణ చర్యలపై అవగాహన కల్పిస్తున్న ఉద్యానవనశాఖ అధికారి

ప్రజాశక్తి-రామాపురం

ఉద్యానవనశాఖ అధికారి టి.నాగమణి అధ్వర్యంలో శుక్రవారం మండలంలోని సుద్దమల్ల, నల్లగుట్టపల్లి గ్రామాల రైతులకు మామిడి పంటలో కాయల కోత తర్వాత ఆచరింవలసిన సస్యరక్షణ , సమగ్ర యాజమాన్య పద్ధతులపై రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మామిడి కాయలు కోసినప్పటి నుంచి తగు జాగ్రత్తలను పాటించినట్లయితే నాణ్యతతో కూడిన మంచి దిగుబడులు పొందవచ్చని సూచించారు. కాయలు కోసిన తర్వాత 15 నుంచి 20 రోజులు చెట్లకు విశ్రాంతి నిచ్చిన తర్వాత కొమ్మ కత్తిరింపులు చేపట్టాలని సూచించారు. గుబురుగా పెరిగిన చెట్లలో సూర్యరశ్మి, గాలి లోపలికి ప్రసరించెల తలపైన కొమ్మలను, తూర్పు పడమర దిక్కులలో ఉన్న కొమ్మలను, ఎండుపుల్ల, చీడపీడలు ఆశించిన కొమ్మలు, తొడిమ కొమ్మలను, ఎండి పోయిన పూత కాడలను కత్తిరించి తొలగించాలని సూచించారు. కత్తిరింపులు చేసిన వెంటనే కోసిన కొమ్మ భాగానికి చెట్లు పూర్తిగా తడిచెల 3 గ్రాముల కాపర్ ఆక్సిక్లోరైడ్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని వివరించారు. తొలకరి వర్షాలు పడగానే వాలుకు అడ్డంగా దున్నాలని సూచించారు. దున్నకాలు చేపట్టడం ద్వారా వర్షపు నీరు భూమిలో ఇంకి తేమ శాతం పెంచడం జరుగుతుందన్నారు. పది సంవత్సారాలు పైబడిన చెట్లకు వర్షాధారం తోటల్లో ప్రతి చెట్టుకు 2 కిలోల యూరియా, 5 కిలోల సూపర్ ఫాస్పేట్, 1.5 కిలోల మ్యూరెట్ ఆఫ్ పొటాష్ వేయాలి. నీటి వసతి కల్గిన తోటల్లో 1 కిలో యూరియా, 5 కిలోల సూపర్ ఫాస్పేట్, 750 గ్రాముల మ్యూరెట్ ఆఫ్ పొటాష్ చొప్పున వేయాలన్నారు. పిందెలు గోలీ సైజులో ఉన్నప్పుడు మిగతా 1 కిలో యూరియా 750 గ్రాముల మ్యూరెట్ ఆఫ్ పొటాష్ వేయాలని సూచించారు. ఎరువులను చెట్లకు 4 నుంచి 5 అడుగుల దూరంలో చేసిన గాడిలో వేసి మట్టిలో కలిపి నీరు పారించాలి. జులై లో పచ్చిరొట్ట పైర్లయిన జనుము, జీలుగా, పెసర, అలసంద, ఉలవలు, పిల్లిపెసర లాంటి పంటలు వేసి పూత దశలో కలియదున్నలని సూచించారు. జింక్, బోరాన్ ధాతువుల లోపాలను నివారించడానికి 5 గ్రాముల జింక్ సల్ఫేట్, 2 గ్రాముల బోరాన్ లీటరు నీటికి లేదా ఫార్ములా-4 పొడిని లీటరు నీటికి 5 గ్రాముల చొప్పున కలిపి 15 రోజుల వ్యవధిలో 2 నుంచి 3 సార్లు పిచికారి చేయాలని వివరించారు. ప్రతి మామిడి రైతు డ్రిప్ పద్ధతిని పాటించలన్నారు. కార్యక్రమంలో భరోసా కేంద్ర సిబ్బంది ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, లక్ష్మిదేవి, వీణావాణి, రైతులు పాల్గొన్నారు.

భూములు కోల్పోయిన రైతులకు పరిహారం : ఆర్‌డిఒ

భూమి కోల్పోయిన రైతులతో మాట్లాడుతున్న ఆర్‌డిఒ రంగస్వామి

ప్రజాశక్తి-రామాపురం

ఎత్తిపోతల పథకంలో భూసేకరణలో భూమి కోల్పోయిన రైతులకు నష్టపరిహారం అందిస్తామని ఆర్‌డిఒ రంగస్వామి పేర్కొన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఆయన ఎత్తిపోతల పథకంలో భూసేకరణలో భూమి కోల్పోయిన రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ మాట్లాడుతూ మండలంలోని కల్పనాయుని చెరువు, గోపగుడిపల్లి, గువ్వల చెరువు, హసనాపురం గ్రామాలలో ఎత్తిపోతల పథకం కింద 150 మంది రైతులకు గాను 23 ఎకరాలు ఎత్తిపోతల పథకానికి భూసేకరణ సేకరించడం జరిగిందని అన్నారు. ఈ భూసేకరణలో భూమి కోల్పోయిన రైతులకు గ్రామంలో 20 మంది రైతులకు 4 నుంచి 50 ఎకరాలు రూ.5 లక్షలు చొప్పున గోపగుడిపల్లి గ్రామంలో 87 మంది రైతుల గాను 12 ఎకరములు, గువ్వల చెరువు రైతులు 2 నుంచి 18 ఎకరములు, హసనాపురం 87 మంది రైతులకు సంబంధించి 5 ఎకరాలు, ఈ మూడు గ్రామాల్లో ఆరు లేదా రూ.7లక్షల చొప్పున ఎకరాకు నష్టపరిహారం అందే విధంగా జిల్లా అధికారులకు ప్రతిపాదనలు పంపుతామని రైతులకు సూచించారు. ఎత్తిపోతల పథకానికి భూసేకరణకు ఇచ్చిన ఏ రైతుకు అన్యాయం జరగకుండా చూస్తామని హామీనిచ్చారు. కార్యక్రమంలో తహశీల్దార్ అరవింద్ కిషోర్, మండల సర్వే నాగలక్ష్మి, ఆయా గ్రామాల సచివాలయ సర్వేయర్లు, ఆర్ఐ రవికుమార్, ఇరిగేషన్ ఎఇ మహబూబ్ బాషా, విఆర్ఒలు సుబ్బారెడ్డి, ఫాతిమా, ప్రేమసాగర్, నాగేంద్రరరెడ్డి పాల్గొన్నారు.

విధులు సక్రమంగా నిర్వహించాలి : ప్రభుత్వ విప్

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు వారి విధులను సక్రమంగా నిర్వహించాలని ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం సిడిపిఒ సౌభాగ్యమ్మ ఆధ్వర్యంలో నూతనంగా నియమితులైన ముగ్గురు అంగన్వాడీ కార్యకర్తలకు, ఏడుగురు ఆయాలకు నియామక పత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే విద్యార్థులకు, గర్భిణులు, మహిళలకు పౌష్టికాహారాన్ని సక్రమంగా అందించాలన్నారు. చిన్నారుల విద్యాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. విధులను సక్రమంగా నిర్వర్తించి మంచిపేరు తెచ్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, వైసిపి మండల కన్వీనర్ సుధాకర్‌రాజు, పట్టణ కన్వీనర్ రమేష్, సర్పంచి శివయ్య పాల్గొన్నారు.

నియామక పత్రాలను అందిస్తున్న ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు

కలకడ :విద్యార్థి ఆఫ్రీన్‌ను నగదు, ప్రశంసా పత్రాన్ని అందిస్తున్న ఎమ్మెల్యే

విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

ప్రజాశక్తి-కలకడ

ఉత్తమ విద్యతో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఆదర్శ పాఠశాలలో నిర్వహించిన సమావేశానికి ఆయన హజరయ్యారు. స్థానిక ఆదర్శ జూనియర్ కళాశాలలో దండు షేక్ ఖాదర్‌బాషా కుమార్తె ఆఫ్రిన్ ఇంటర్‌లో 959 మార్కులు సాధించి నియోజకవర్గ స్థాయిలో మొదటి స్థానంలో నిలిచింది. ఉత్తమ విద్యార్థులకు ప్రభుత్వం ప్రకటించిన రూ.15వేలు నగదు, మెడల్, ప్రశంసా పత్రాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు క్రమ శిక్షణతో ఉన్నత విద్యను అభ్యసించినప్పుడే పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచిపేరు వస్తుందన్నారు. విద్యార్థుల ఉత్తమ ఫలితాలకు సహకరించిన ప్రిన్సిపల్ మలంషావలి, ఆఫ్రిన్ సుల్తానా తల్లిదండ్రులను ఎమ్మెల్యే దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు. **కెవిపల్లి :** గ్యారంపల్లి జూనియర్ కళాశాలకు రెండు ప్రతిభా పురస్కారాలు, గ్యారంపల్లి గురుకుల జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ స్థాయిలో జగనన్న ఆణిముత్యాల పథకానికి ఇద్దరు విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.చెన్నకేశవులు తెలిపారు. జగనన్న ఆణిముత్యాల సన్మాన కార్యక్రమం తహశీల్దార్ కార్యాలయంలో ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో జరిగినది. 2022-23 సంవత్సరంలో బైపిసి విభాగంలో 959 మార్కులు సాధించిన వి.గుణశేఖర్, ఎంఇసి భాగంలో 933మార్కులు సాధించిన పి.ముఖేష్ కుమార్ నియోజకవర్గ స్థాయి జగనన్న ఆణిముత్యాలకు ఎంపికయ్యారు. నియోజకవర్గస్థాయిలో విద్యార్థులకు ఒక్కొక్కరికి ప్రోత్సాహకంగా రూ.15వేల రూపాయలు నగదు, ప్రశంసా పత్రం, షీల్డ్‌ను ఎమ్మెల్యే అందించారు. విద్యార్థుల తల్లిదండ్రులను, కళాశాల ప్రిన్సిపల్ చెన్నకేశవులును ఎమ్మెల్యే శాలువాతో సన్మానించారు.

మాట్లాడే హక్కు పేర్నినానికి లేదు

ప్రజాశక్తి-నందలూరు

కాపుల గురించి మాట్లాడే నైతిక హక్కు మంత్రి పేర్ని నానికి లేదని జనసేన ఉమ్మడి కడప జిల్లా కమిటీ సభ్యులు గురువిగారి వాసు ఎద్దేవా చేశారు. శుక్రవారం ఆయన నందలూరు నందు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ వారాహి యాత్ర ప్రారంభంతో వైసిపి నాయకులకు వణుకు మొదలైందని అన్నారు. కౌలురైతుల కుటుంబాలకి ప్రభుత్వం ఆదుకోకపోయినా పవన్ కళ్యాణ్ తన కష్టార్జితంతో లక్ష రూపాయల చొప్పున అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారని అన్నారు.

మండల అభివృద్ధికి కృషి చేయాలి

ప్రజాశక్తి-నందలూరు

మండల అభివృద్ధికి కృషి చేయాలని మండలం కో-ఆప్షన్ సభ్యులు, జె సిఎస్ మండల సచివాలయల కన్వీనర్ పఠాన్ కరిముల్లా ఖాన్‌ను ఎంపిపి మేడా విజయభాస్కర్‌రెడ్డి సూచించారు. శుక్రవారం కలీం జన్మదినం సందర్భంగా ఎంపిపి కార్యాలయం నందు కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ఎస్‌టి ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ తరఫున ఎంతోమంది నిరుపేదలకు సాయం చేసినటువంటి పఠాన్ కరిముల్లాఖాన్(కలిమ్) సమాజ సేవ చేస్తూ ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్య క్రమంలో జిల్లా వక్ఫ్ బోర్డ్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ అమీర్, ఉప మండల అధ్యక్షుడు అనుదీప్ జైసింహ, లేబాక మాజీ ఉప సర్పంచ్ నరసయ్య, నాయకులు ఎల్లంరాజుపల్లి సుబ్బారెడ్డి, నిజాంపేట మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మాధవి, తుమ్మలశ్రీధర్ గౌడ్,అలీ, గోసారథులు, జెసిఎస్ కన్వీనర్లు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలకు తిలోదకాలు

ప్రజాశక్తి - కడప

వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి పభుత్వం ఎన్నికల హామీలకు తిలోదకాలు ఇచ్చి ఎడాపెడా విద్యుత్తు ఛార్జీలు పెంచుతూ ప్రజలపై పెను భారం మోపిందని ఎఐసిసి సభ్యులు బండి జకరయ్య, కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్తార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన విద్యుత్తు ప్రయివేటీకరణ బిల్లుకు మద్దతునిచ్చి శరవేగంగా అమలు చేస్తూ విద్యుత్తు సంస్థలను అప్పుల ఊబిలోకి నెట్టి కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతోంది అన్నారు. శుక్రవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే 200 యూనిట్లు ఉచితంగా ఇవ్వడంతో పాటు రానున్న కాలంలో కూడా విద్యుత్తు చార్జీలు పెంచబోమని నమ్మబలికి ఓట్లు దండుకుని అధికారంలోకి వచ్చిన తర్వాత ఏడుసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నారని చెప్పారు. నాణ్యమైన విద్యుత్‌ను నిరాటంకంగా అందిస్తామని చెప్పి నేడు నిరంతర కోతలు, వాతలు వేస్తున్నారు అని మండి పడ్డారు. ఒక కోటి 89 లక్షల మందికి ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు బిగించి రూ 13500 కోట్ల ప్రజలపై పెనుభారం మోపారని వాపోయారు. ట్రూ అప్ ఛార్జీల పేరుతో ఎంత పడితే అంతా, వసూలు చేస్తున్నారు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో టిడిపి ప్రభుత్వం విద్యుత్ బిల్లులు పెంచడం వల్ల ఆ ప్రభుత్వాన్ని ప్రజలు మట్టికరించారు అన్నారు. సమావేశంలో డిసిసి ప్రధాన కార్యదర్శి ప్రసాదు గౌడ్ పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి : ఆర్‌ఆర్

రాయచోటి : రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబుతోనే సాధ్యమని మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్ కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక టిడిపి పార్టీ కార్యాలయంలో పోరుబాట కార్యక్రమం నిర్వహించారు. టిడిపి బిసి సాధికార సమితి పాలఏకరి రాష్ట్రకన్వీనర్ గురిగింజ కుంట శివప్రసాద్ నాయుడు అలియాస్ గుట్టబాబు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ రెడ్డి మాట్లాడుతూ బెస్త కులస్తులకు గత ప్రభుత్వము 75 శాతం సబ్సిడీ రుణాలు ఇవ్వడం జరిగిందని, చేపలు పట్టుకు నేందుకు వలలు చేప పిల్లలు ఇచ్చారన్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత చేప పిల్లలు కానీ, వలలు కానీ, ఇవ్వకపోగా 217జిఒ తీసుకొచ్చి మత్స్య కారుల కడుపు కొడుతున్నారని ధ్వజమెత్తారు. కార్యక్రమంలో రాజంపేట బిసి సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్, బెస్త సాధికార కమిటీ రాష్ట్ర సభ్యులు మానా చంద్రశేఖర్, జిల్లా బెస్త అధ్యక్షులు కదిరి దుర్గాప్రసాద్, సాధికార కమిటీ సభ్యులు కదిరినాగేంద్ర, పులి,సాంబశివయ్య, జిల్లా జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు పుల్లగూర రామాంజులు, స్టేట్ బిసిసెల్ అల గాని రెడ్డప్ప, ఉపాధ్యక్షులు శబరీష్, మాజీ సర్పంచ్ బసయ్య, పాల్గొన్నారు.

కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటా

రామాపురం : టిడిపి కార్యకర్తల కుటుంబాలకు తాము అండగా ఉంటానని నియోజకవరగ టిడిపి ఇన్‌ఛార్జి ఆర్ కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని కసిరెడ్డిగారిపల్లె పంచాయతీ కొత్తపల్లి చెందిన టిడిపి కార్యకర్త మాదాసు బలరాం మృతికి నివాళులర్పించి కుటుంబాన్ని పరామర్శించారు. అలాగే గువ్వల చెరువుకు చెందిన టిడిపి కార్యకర్త షేక్ నాయబ్ రసూల్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఆయన్ని పరామర్శించి అన్ని విధాల ఆదుకుంటానని ఆయన అన్నారు. కార్యక్రమంలో నాయకులు బాలిశెట్టి చంద్రమౌళి, నంద్యం రామ్మోహన్ రెడ్డి, కృష్ణయ్య, రమేష్, బాలకృష్ణ, సాయి నారాయణ, వెంకటరమణ, కొండయ్య అజామ్, షంషేర్ బాషా, హరిప్రసాద్, ఉదయ్ కుమార్, ఖాదరవల్లి, సర్దార్ జాఫర్‌వలీ పాల్గొన్నారు.

రాయచోటి : టిడిపి బెస్తసాధికార కమిటి బ్యానర్‌ను ఆవిష్కరిస్తున్న రమేష్‌కుమార్‌రెడ్డి

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందిస్తున్న ద్వారకనాథ్‌రెడ్డి

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-రామాపురం

మండల పరిధిలోని నీలకంఠరావుపేటలో ఇటీవల విద్యుదాఘతంతో మృతి చెందిన పఠాన్ ఖలీద్‌కు కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథ్‌రెడ్డి శుక్రవారం ఆర్థిక సాయం చేశారు. మండల కేంద్రం రామాపురంలో ఆయన స్వగృహంలో నీలకంఠరావు పేట ఆయుబ్‌ఖాన్ గ్రామ ముస్లిం మైనార్టీ నాయకుల ఆధ్వర్యంలో కలసి విద్యుదాఘాతంతో మృతి చెందిన పఠాన్ ఖలీద్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. భవిష్యత్‌లో కూడా పఠాన్ ఖలీద్ కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటానని, పిల్లల చదువులకు తన సహాయ సహకరులు అందిస్తానని హామీనిచ్చారు.

ఉదారత చాటుకున్న ఉపాధ్యాయుడు

ప్రజాశక్తి-రాజంపేట

మండల పరిధిలోని మందపల్లి అరుంధతివాడ ప్రాథమిక పాఠశా లలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న రాజంపేట ఎస్‌టియు మండల శాఖ అధ్యక్షులు నరసింహ విద్యార్థులకు విద్యా సామగ్రిని పంపిణీ చేశారు. విద్యార్థులకు అవసరమైన నోటుపుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, మెండర్స్ తదితర వస్తులను తన సొంత ఖర్చుతో కొని విద్యార్థులకు అందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోలయ్య పాల్గొన్నారు.

విద్యార్థికి విద్యాసామగ్రి అందిస్తున్న నరసింహ

రాజంపేట : అవగాహణ ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు,చిన్నారులు

చిన్నారులకు వరం 'జన భగీరథి'

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

రాజంపేట ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధి లోని చిన్న వెంగన్నగారి పల్లె అంగన్వాడీ కేంద్రంలో సూపర్వైజర్ ఎం.రాణి, అంగన్వాడీ కార్యకర్త ఎస్.ప్రతిమతో కలిసి శుక్రవారం జన భగీరథీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్వాడీ కేంద్రములో చేర్పించాలని పిల్లల తల్లితండ్రులకు, గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రదర్శనల ద్వారా అంగన్వాడీ కేంద్రములలో అందించే సేవలు, ఆట పాటలతో కూడిన విద్యా బోధన ఎలా ఉంటుందో ప్రదర్శన చేసి వివరించారు. అనంతరం అంగన్వాడీ కార్యకర్తలు, గ్రామ ప్రజలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆకెపాడు అంగన్వాడీ కార్యకర్త, గ్రామప్రజలు పాల్గొన్నారు. **తంబళ్లపల్లె :** ఐసిడిఎస్ పరిధిలోని చిన్నారులకు జన భగీరథి ఓ వరం లాంటిదని సిడిపిఒ నాగవేణి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రంలో జన భగీరథి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వం ద్వారా అందిన ప్రీస్కూల్ కిట్స్‌ను అందించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ శ్వేతారెడ్డి, అంగన్వాడీకార్యకర్తలు, ఆయాలు, చిన్నారులు పాల్గొన్నారు. **పెద్దమండ్యం :** మండలంలోని కలిచెర్ల అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన జన భగీరథి కార్యక్రమానికి ఎంపిపి పూర్ణచంద్రిక హజరయ్యారు.పిల్లలు తయారు చేసిన బొమ్మలు, ఆట వస్తువులు గురించి పిల్లలకు వివరించారు. గర్భిణులకు సీమంతం చేశారు. కార్యక్రమంలో సూపర్వైజర్ సాజియాబేగం, అంగన్వాడీ కార్యకర్తలు శ్రీకాంత, వసంత సుబ్బమ్మ, అరుణకుమారి, పావని హరికుమారి, శ్రీకన్య ఆయాలు, చిన్నారులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్యదర్శిగా రాజేంద్ర ప్రసాద్‌రెడ్డి

నందలూరు : నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శిగా ఎం.రాజేంద్ర ప్రసాద్‌రెడ్డి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన దువ్వూరు నుంచి నందలూరుకు బదిలీపై వచ్చారు. ఇక్కడ ఉన్న పంచాయితీ సెక్రెటరీ ప్రసాద్ చిట్వేలికి బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన వంతుగా పంచాయతీ అభివృద్ధికి, ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు.

అమ్మవారి జాతరకు 'చమర్తి'కి ఆహ్వానం

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

డిబిఎన్ పల్లెలో ఈనెల 22, 23వ తేదీలలో నిర్వహించనున్న అమ్మవారి జాతరకు హజరవ్వాలని కోరుతూ శుక్రవారం డి.బి.ఎన్‌పల్లె గ్రామస్తులు, టిడిపి సీనియర్ నాయకులు చమర్తి జగన్మోహన్ రాజును ఆహ్వానించారు. పట్టణంలోని చమర్తి క్యాంపు కార్యాలయంలో ఆయనను కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి జాతరకు ఆహ్వానించి, వేడుకలకు సహకారం అందించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఆయన జాతర నిర్వహణకు సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఎం.నరసింహులు, కె.సుబ్బయ్య, చలపతి, గ్రామస్తులు సాంబశివ, సుధాకర్, కళ్యాణ్, కె.శివ, దొరబాబు, రవి పాల్గొన్నారు.

చమర్తి జగన్మోహన్‌రాజును సన్మానిస్తున్న జాతర కమిటి సభ్యులు

క్రైం కార్నర్

యువతిని మోసం చేసిన వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి-మదనపల్లి

పెళ్లి చేసుకుంటానని యువతిని నమ్మించి మోసం చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు టూటౌన్ సిఐ ఎస్.మురళీకృష్ణ తెలిపారు. పోలీసుల వివరాలు మేరకు..పట్టణంలోని కమ్మగడ్డ ఎక్స్టెన్షన్‌లో నివాసమున్న ఎన్.తేజశ్రీకి ఎస్‌బిఐ కాలనీలో నివాముున్న రామ్‌చరణ్ నాయుడు పది నెలల క్రితం పరిచయం అయ్యాడని ఆ పరిచయం ప్రేమగా మారి పెళ్లి చేసుకుంటానని నమ్మించి బెంగుళూరు పరిసర ప్రాంతాలకు తనతో పాటు తీసుకుని వెళ్ళినాడని తెలిపారు. అతని స్నేహితుల ద్వారా కూడా తనను తప్పకుండా పెళ్లి చేసుకుం టానని నమ్మించి మోసం చేశాడని ఇప్పుడు పెళ్లి చేసుకోమని తేజశ్రీ అడగగా కులం పేరుతో దూషించాడని తెలిపారు. రామ్ చరణ్ నాయుడు అతని అన్న నగేష్, వదిన ప్రియాంక, అతని స్నేహితులు ఫారూఖ్ సులేమాన్, బాలు దౌర్జ న్యంగా తేజశ్రీ ఇంటిలోనికి ప్రవేశించి కులం పేరుతో దూషించి భయపెట్టినారని తెలిపారు. అతని తల్లి మధుర కూడా కులం పేరుతో దూషించిందని పైగా రామ్ చరణ్ తన వద్ద నుంచి రూ.5.50 లక్షలు నమ్మించి తీసుకున్నాడని తెలిపింది. తేజశ్రీ ఫిర్యాదు మేరకు రామ్‌చరణ్ నాయుడు, అతని కుటుంబ సభ్యులు, స్నేహితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.